జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 2,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెరుగు రమేష్ నియామకం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01ప్రజా జ్యోతి :** తెలంగాణ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా హనుమకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన మెరుగు రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నేషనల్ హ్యూమన్ రైట్స్ బషీర్బాగ్ ఆఫీసులో మెరుగు రమేష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ ను హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ కె .అనిల్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా మెరుగు రమేష్ మాట్లాడుతూ.... నా నియమకానికి సహకరించిన, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు కి %d% నేషనల్ హ్యూమన్ బీయింగ్ ప్రెసిడెంట్ అంజలి కి , నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ చైర్మన్ కే .అనిల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ బషీర్ బాద్ ఆఫీసు విలేకరుల సమావేశంలో నియామక పత్రం అందజేశారని తెలియజేశారు.

**హ్యూమన్ రైట్స్ అధికారాలు ఉద్దేశం....**

ప్రజాస్వామ్యం మానవ హక్కులను ...

వివరాలు 2లో..



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.
- పేదవారి ఆత్మగౌరవానికి సన్న బియ్యం పథకం.
- ఒక్క రేషన్ కార్డు అయిన ఇవ్వనీ గత ప్రభుత్వాలు.
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం.



**రాయపర్తి , ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :**

రాయపర్తి మండల కేంద్రంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని రాయపర్తి మండల కేంద్రంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, లబ్ధిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ పథకం ప్రారంభాన్ని పురస్కరించుకుని రాయపర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, పథకం ద్వారా తమ కుటుంబాలకు మేలుచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు 2లో..

## పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం

### - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి , ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి**

పేదింటి ఆడ పిల్లలకు వరం కల్యాణ లక్ష్మి పథకం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉన్నారు అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని ఎం.పీ.డీ.వో క్షేత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,చెక్కులను (21).. 2లో..

## ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

- నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ
- నియోజకవర్గంలో త్వరలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభిస్తాం
- త్రాగు, సాగునీరు విద్య వైద్యానికి పెద్ద పీట
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

2



## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెరుగు రమేష్ నియామకం

కాపాడటం న్యాయ పరిరక్షణ, ఉదాహరణకు కోర్టుకు వెళ్లిన న్యాయం జరగకపోగా సమస్యకు పరిష్కారం దొరకక ఇబ్బందులకు గురవుతున్న, పేద ప్రజలకు న్యాయపోరాటం చేసి కోర్టుకు ప్రభుత్వానికి నివేదిక పంపించి న్యాయమైన సలహాలు ఇవ్వడం. పేద ప్రజల పక్షాన హ్యూమన్ రైట్స్ పోరాటం చేస్తుంది....

**ఈ కమిటీ లో ఎవరు నియమితులవుతారు...** చీఫ్ జస్టిస్ రిటైర్డ్ జడ్జ్ హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు. ఒకరు ఉమెన్ స్త్రీ సాధికారత మహిళల పట్ల సమన్యాయం కోసం. రెండవది మైనార్టీ. ఎస్సీ .ఎస్టీ. బీసీ. చైల్డ్ రైస్. ఎం. జి .ఓ .ఎస్. స్వచ్ఛంద సేవ భావం కలిగిన వ్యక్తులు ఉంటారు..

**–ఈ కమిటీలో 6 గురు అధికారులు ఉంటారు...**

చైర్ పర్సన్ పై మినిస్టర్, స్పీకర్ ఆఫ్ లోక్ సభ, డిప్యూటీ స్పీకర్ రాజ్యసభ, లీడర్ ఆఫ్ చైర్ పర్సన్, సెంట్రల్ హోమ్ మినిస్టర్, వీరు అధికారలు కలిగి ఉంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సుప్రీంకోర్టు కు మానవ హక్కుల పరిరక్షణ నివేదిక పంపిస్తారు.

## పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి పథకం

మందికి అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల అమలులో భాగంగాఈ సందర్భం గా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం , ప్రాధాన్య లక్ష్యాలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల కూతుళ్ల పెళ్లికి సహాయం చేయడం కోసం కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా వివాహ ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పించడమే మా లక్ష్యం..ప్రతి అర్హత గల బ్ధిదారునికి ఈ పథకం అందే లా నిరంతరం పనిచేస్తున్నాం. ఏదైనా ఇబ్బంది లు ఉం టే సంబంధిత అధికారులను సంప్రదించండి. అర్హులై న ప్రతి ఒక్కరికీ పథకాన్ని అందించేందు కుప్రభుత్వం కట్టుబడి ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయకు. రాయపర్తి మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనగర్ ఆలయ చైర్మన్ కృష్ణమాచారి, టి పి సి సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ తదితరులున్నారు.

## పేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.



**హన్మకొండ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 1బీ(, ప్రజా జ్యోతి )** నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు .మంగళవారం జిల్లా పరిధిలోని 62వ డివిజన్ సోమిరెడ్డి కార్పొరేటర్ జక్కుల రవీందర్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి ల వర్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు .తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ అందించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు .ప్రభుత్వం ఉచిత సన్నబియ్యం పంపిణీ కోసం ఒక కిలోపు 40/–రూపాయలు ఖర్చు చేస్తుందని ధనవంతులు తినే సన్న బియ్యం నిరుపేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు ,కుమారస్వామి ,అశోక్ ,రమేష్, రెవిన్యూ అధికారులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు



**హసన్ పర్తి, ఏప్రిల్-01(ప్రజాజ్యోతి):** ప్రతి నిరుపేద కుటుంబ అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం రేషన్ ద్వారా పేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ. హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేదునూరి సునీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిళ్ళ మధుసూదన్ రెడ్డి, ఎర్ర ప్రకాష్, గోలి వెంకట రంగారెడ్డి, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ బాషబోయిన బన్నీ, ఎర్ర రాజు , మోతే మధుసూదన్ రెడ్డి, నేదునూరి శ్రీనివాస్, మానుపాటి సంపత్, కోడెం భిక్షపతి, కొండ రణధీర్ రెడ్డి, గంగిళ్ల శ్రీధర్ రెడ్డి, గోలి శ్రీధర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ,లబ్ధిదారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**రాయపర్తి , ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని రాయపర్తి మండల కేంద్రంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, లబ్ధిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ పథకం ప్రారంభాన్ని పురస్కరించుకుని రాయపర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, పథకం ద్వారా తమ కుటుంబాలకు మేలుచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు మేలు కలిగించేలా రూపుదిద్దుకోవాలి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చాం. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు నెలకు సరిపడా నాణ్యమైన బియ్యం ఉచితంగా పొందగలుగుతారు. ఈ పథకాన్ని రైతులకు, వినియోగదారులకు లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బియ్యం సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా, అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి నాణ్యమైన ధాన్యం అందేలా పర్యవేక్షణ జరుగుతుంది. గతంలో పాలించిన పాలకులు ఎన్నడు సన్నబియ్యం ఇవ్వలేదని ప్రజలు తినలేక ఇబ్బందులు పడ్డారని, వారి ఆత్మ గౌరవాన్ని కాపాడేలే సన్నబియ్యం సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన అన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 01 :** ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఇమ్మడి వెంకటేశ్వర్లు కు చెందిన మూడవ నెంబర్ రేషన్ షాప్ లో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని ముఖ్యంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం ప్రభుత్వం ప్రారంభించిందని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సాగునీరు విద్య వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతాంగానికి మేలు చేసే విధంగా సన్న బియ్యం పండించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో రైతులు స్పందించి 70 శాతం సన్న దాన్యం పండించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని ఆయన అన్నారు. పేదవాళ్లకు ఇండ్ల స్థలాలు ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు అనాథలకు కూడా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈరోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందని రాబోయే రోజుల్లో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాములు , డీఎస్ఓ శ్రీనాథ్ తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, భూపాలపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్ , మాజీ వైస్ ఎంపీపీ వీడిది నేని అశోక్,మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, సుంకరి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి

### - మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు..
### - ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన
### - టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి..

**ఎల్కతుర్తి ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టి పి సి సి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి,ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం రాష్ట్ర ప్రజలకు కలిగించే ప్రయోజనాలను వివరించారు.

పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. టిపీసీసీ సభ్యులు అశోక్ రెడ్డి, మరియు ఇంద్రసేనారెడీ మాట్లాడుతూ.

ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద కుటుంబాలకు భారం తగ్గుతుందని తెలిపారు. రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి),ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజీ, మాజీ సింగల్ విండో చెర్మన్ గోలి రాజేశ్వరరావు, పొన్నం యువసేన తంగెళ్లపల్లి రమేష్, హింగే శ్రీకాంత్, సీనియర్ నాయకులు పాక రమేష్,అంబాల స్వామి, అంబాల జగన్, మాటూరి సారయ్య, గొడిశాల అర్జున్ గౌడ్, గోడిశాల రాజయ్య గౌడ్, కడారి సురేందర్, అంబాల యువరాజు, ప్రదీప్, బొంకురి ఐలయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు...44



# పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

**తొర్రూరు, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి )**

రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి లు డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామం కస్నా తండా లో నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన పంటపొలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరు అని ఎమ్మెల్యే అవగాహనా రాహిత్యం , చేతకాని తనం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడ లేదన ఎద్దేవా చేశారు. పాలకుర్తి నియోజక వర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత



డబ్బులు చెల్లించి ఆదుకోవాలని అని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు రంగు రాములు,కొలుపుల శంకర్, పల్లె కుమార్ , రచ్చ కుమార్,భాగాల నవీన్ రెడ్డి, బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, నూనె అనిల్,బి .సుధాకర్,కాగు నవీన్,,విష్ణు, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్,గంధం రాజు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,భాస్కరా చారి, సందీప్, మహేష్, శ్రీకాంత్, నరేష్,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తిసుఘడ్ రాష్ట్రము లో ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య**

**కొత్తగూడ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**

చతిస్గడ్ రాష్ట్రంలో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి ఆపరేషన్ కాగర్ వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఏప్రిల్ 8న ధర్నా చౌక్ ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద జరిగే ప్రజా ధర్నా వాల్ పోస్టర్లను స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్కా వెంకటయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట మధ్యభారతం లో ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి హత్యాకాండ కు తెగబడుతున్నాయని చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నారని ఈ హత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ విదేశీ కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఆదివాసి ప్రజలను హతమారుస్తున్నారని వారు అన్నారు. ఈ యొక్క విధానాన్ని దేశంలోని అన్ని




రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఆలోచనపరులు ఖండించాలని వారు కోరారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు కలిసి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న రాష్ట్ర రాజధాని హైదరాబాదు మహానగరంలో ధర్నా చౌక్ (ఇందిరాపార్క్) వద్ద ప్రజా ధర్నాను తలపెట్టింది ఈ ధర్నాలో పాల్గొని మధ్య భారతంలోని ఆదివాసి ప్రజానీకం జల్ జంగల్ జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకు నేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటాలపై క్రూర మారణకాండను నిరసిద్దామని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఆదివాసి గిరిజన ప్రజలపై బిజెపి మోడీ అమిత్ షా సాగిస్తున్న నిర్బంధకాండని మేధావులు ప్రతి ఒక్కరూ ఖండించాలని వారు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బూర్కా బుచ్చి రాములు, పసునూరి రాజమల్లు, యాదగిరి యుగంధర్,గజ్జి సోమయ్య, సువర్ణపాక పుల్లక్క, తాళ్ల పెల్లి ప్రభాకర్, రామ్ సింగ్, జామ్లా, బద్రాజీ, సత్యం, పాల్గొన్నారు.

# సిపిఎం అధ్వర్యంలో ఘనంగా మంగపతిరావు వర్ధంతి



**గార్ల,ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**

గార్ల మండల సిపిఎం పార్టీ నిర్మాణం లో ఒక్కరూ, కార్మిక,కర్షక పక్ష పాతి, సిపిఎం సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావు ఆశయసాధనకొరకు పాటు పాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు మంగపతిరావు వర్ధంతి ని సిపిఎం మండల కమిటీ అధ్వర్యంలో స్దానిక సిపిఎం కార్యాలయం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపతిరావు చిత్ర పటానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రేషన్ షాప్ దుకాణాల్లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి

**రాయపర్తి మండల శాఖ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్.**

**సొమ్ము కేంద్రానిది -సోకు రాష్ట్రానిది.**

**రాయపర్తి ,ఏప్రిల్01,ప్రజాజ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సన్న బియ్యం పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కొనసాగుతోంది అని,ధేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కరోనా కాలం నుంచి పేదలందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని దీని కోసం ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుంటే సొమ్ము ఒకడిది సోకు ఇంకొకరిది అన్నట్లు రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ధ్వజమెత్తారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు సొంత డబ్బా కొట్టుకుంటూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తోందని,కరోనా విపత్తు వేళా పేదలు ఆకలితో అలమటించకూడదనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధేశ వ్యాప్తంగా ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు అని అది నేటికీ కొనసాగుతూనే ఉంది అని తెలిపారు. రేషన్ షాపులలో వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రచార



కార్యదర్శి వడ్లకొండ రవి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ మండల నాయకులు మందపురి రాజు బండారి దినేష్ సోడియ సురేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**యూనివర్శిటీ భూమి అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్న సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు లు**

**-హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల మీద, నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఆపాలి**







**గార్ల,ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**

గార్ల: మంగళవారం హెచ్ సియూ భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా సిపిఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషను లో నిర్బందించారు. ఈ సందర్భంగా అరెస్టయిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశ్నిస్తున్న వారిని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అరెస్టు అయిన వారిలో మండల కార్యదర్శి అలవాల. సత్యవతి, వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి,ఎస్ కె. మౌలానా, సంగు నాగరాజు లు ఉన్నారు.

# పార్టీ సీనియర్ నాయకుడి కుటుంబానికి పరామర్శ



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**

రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారు కోతుల మహేందర్ భార్య రేవతి అనారోగ్యంతో మరణించగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేనుసారం మంగళవారం కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి పార్టీ అన్నిగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందే యాకయ్య ,రాజేష్ నాయక్ ,దూదిమెట్ల యాకేష్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేట లో ఘనంగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమం



**హసన్పేర్తి, ఏప్రిల్-01(ప్రజాజ్యోతి):**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన పౌర సరఫరాల శాఖ ( పేదలకు రేషన్ సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో రేషన్ డిలర్ శ్రీనివాస్ రెడ్డి సెంటర్ లో ప్రారంభించిన 65 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీమతి మల్లేశం, గ్రామ ఉపాధ్యక్షులు చుంచు సరెష్ ,కార్యదర్శి సందెల మోహన్, వర్దన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ నందిపాక బాస్కర్, గ్రామ బిసి సెల్ అధ్యక్షులు శ్రీపతి చేరాలు, కొప్పుల సంపత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాపురెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొటి సుధాకర్, సందెల రవిందర్, పోలేపల్లి రవి, రాయపురెడ్డి,అయ్యల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చింటు, ఎస్సీ సెల్ నాయకులు సందెల కొర్నేల్, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ షాపుల్లో మోదీ ఫోటో పెట్టాలి..!

**-కేంద్రప్రభుత్వం 5 కేజీల సన్నబియ్యం ఇస్తే రాష్ట్రప్రభుత్వం 1 కేజీ ఇస్తుంది..**

**-బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్....**



**డోర్నకల్,ఏప్రిల్ 01,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు కేంద్ర ప్రభుత్వమే బరిస్తోందని డోర్నకల్ మండల బీజేపీ అధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని పలు గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియ్యం ఎవరు ఇస్తున్నారో తెలియచేస్తూ సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ..గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం ద్వారా ఆహారం పౌష్టిక సమాజం ప్రతి పేదవాడికి కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకంలో భాగంగా ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పథకంలో 5 కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం 1 కిలో బియ్యం రాష్ట్రప్రభుత్వం ఇస్తున్నారని అన్నారు. కరోనా సమయం నుండి 2028 వరకు కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా ప్రతి వ్యక్తికి 5 కిలోలు ఉచితంగా ఇస్తుందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక వ్యక్తికి ఒక కిలో ఇస్తూ మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని తెలిపారు. అందుకోసమే లబ్ధిదారులకు తెలియజేసే విధంగా రేషన్ షాప్ వద్ద నరేంద్రమోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి రేషన్ షాప్ డీలర్లు రేషన్ షాప్ ల వద్ద నరేంద్ర మోడీ ఫోటో పెట్టేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్01**

గణపురం మండల కేంద్రానికి చెందిన లాదెళ్ల సమ్మయ్య తల్లి ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి గౌరవ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు బుధవారం వారి ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లచ్చమ్మ ఫోటోకు నివాళులు అర్పించడం జరిగింది వారి వెంట గణపురం మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరగాలి



**గార్ల,ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని గార్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడి ఉందని తెలిపారు. అందరి సహకారంతో ఈ పథకం నిర్వహణ అమలును ప్రభుత్వం సజావుగా కొనసాగిస్తుందన్నారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండలం తహసీల్దార్ కృష్ణవేణి, గార్ల సొసైటీ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనీయకుల రామారావు,శీలంశెట్టి ప్రవీణ్,భూక్యా నాగేశ్వరరావు, కోళ్ల కుమార్, కామిని శ్రీనివాస్,పాల్గొన్నారు.

# తెలంగాణ పండుగలాగా సన్నబియ్యం పంపిణీ

**కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్.**



**చెన్నారావు పేట ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో పలు గ్రామాల్లో రేషన్ షాప్ ల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమం అమీనాబాద్ అక్కల్ చెడ ఉప్పరపెల్లి పాపయ్య పేట బొజేరువు గ్రామాల్లో చేపట్టగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆయన పాల్గొని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ పేదవాడి కడుపు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యాన్ని ఇవ్వడం చరిత్రలోనే మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అమీరూద్దీన్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ ఆయా గ్రామాల కాంగ్రెస్ అద్యక్షులు పులిశేరు రాజేందర్ వట్టే తిరుపతి రెడ్డి కంచ ప్రభాకర్ భిక్షపతి మాజీ ఉపసర్పంచ్ కాసాని రమేష్ సతీష్ కరుణాకర్ సీనియర్ నాయకులు అందె వెంకటేశ్వర్లు పెరుమాండ్ల మల్లారెడ్డి బల్గురి నరేందర్ రెడ్డి వట్టె శ్రీనివాస్ రెడ్డి వీరు నాయక్ ముత్యం భద్రయ్య బాలు నాయక్ బీమా ఆకుల అశోక్ షేక్ కాయజ్ ఒంటరి రాజు అశోక్ తేజవత్ శివ కరెడ్ల శివ బాధవత్ దేవా సేవియ ఇస్లావత్ స్వామ్యా కరెడ్ల రవి బీమా లాల కొత్త ఎల్లయ్య మహిళలు ఈర్ల అనూష వెంకటమ్మ సుజాత ఆగమ్మ స్వరూప ఫాతిమా ఆయా గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## రైతు సమస్యలపై కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఈనెల 4న రైతు సత్యాగ్రహ దీక్ష.**

**బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి )**

రైతు సమస్యలపై కనికరం లేకుండా మాయ మాటలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. రైతు సమస్యల పరిష్కారం కొరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 4 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు రైతులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య ,ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, జాతీయ, రాష్ట్ర ,జిల్లాల నాయకులు మాజీ ఎమ్మెల్యేలు ,ఎంపీలు ,ప్రజా ప్రతినిధులు ,బిజెపి కిసాన్ మోర్చా నాయకులు ,కార్యకర్తలు ,పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మారెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జగన్మోహన్ రెడ్డి ,మల్లాడి తిరుపతిరెడ్డి, పెద్ది మహేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి ,అమృత రావు ,శ్రీనివాసరావు, సంపత్ రెడ్డి ,నాగరాజు ,అరణ్య రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**

ల మండలంలోని ఏనుతుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పునుతుల మల్లయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలను పూలమాల చేసి నివాళులర్పించి మన ధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందించారు. మల్లయ్య కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ,పాలకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, గ్రామపాటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు సన్నబియ్యం అందించాలన్నదే మా కాంగ్రెస్ ధ్యేయం..



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** అణగారిన బడుగు బలహీన వర్గాల దళిత, గిరిజన ,బీసీ మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంకల్పమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏడునుతుల గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది" అని అన్నారు.రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథకం ఫలాలు ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. అనంతరం, ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను ఆలకించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్,రాజేష్ నాయక్ తో పాటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజా01జ్యోతి ఏప్రిల్**

గణపురం మండల కేంద్రంలో మంగళవారం లబ్ధిదారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 26 మంది లబ్ధిదారులకు గాను రూ. 8, లక్షల 36, వేల కు పైగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి పాల్గొన్నారు.

# లేబర్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

**-భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో..**

**-జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**



**మరిపెడ,ఏప్రిల్01(ప్రజాజ్యోతి)**
లేబర్ కార్డులు ఉన్న కార్మికులు ఐదు సంవత్సరాలకాలపరిమితిఅయిపోత ున్న సందర్భంగా వారం రోజుల ముందు ప్రతి కార్మికుడు రెన్యువల్స్ చేయించుకోవాలని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లాఅధ్యక్షులుకొండఉప్పలయ్య పిలుపునిచ్చారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో భవన నిర్మాణకార్మికుల సమావేశం కామెండ్ల వెంకన్న అధ్యక్షతన జరిగి ంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిది : గా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది బిల్డింగ్ కార్మికులు ఉన్నారని తెలిపారు. కార్డుల కాలపరిమితి అయిపోయిన 11 లక్షల కార్డులు రెన్యువల్స్ ఆగిపోయినట్లు పేర్కొన్నారు .ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ కార్డులన్నిటిని రెన్యువల్స్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చిన నిధులను కార్మికులకే ఖర్చు పెట్టాలని,కార్డులను రెన్యువల్ చేయకుండా ప్రభుత్వం మభ్యపెడుతు ందని అట్టి నిధులను వేరే శాఖకు తరలించాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారు లు స్పందించి కార్మికుల కార్డులు అన్ని రెన్యువల్ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయ కులు కామెండ్ల వెంకన్న,సూం బోయిన బిక్షం , సుంకరి వెంకన్న, బల్లెం ఉప్పలయ్య, పోలపాక వెంకన్న, జినక సైదులు, వాసు, నాగరాజు, నవిల వెంకన్న, పాల్గొన్నారు.

# వర్ధన్నపేట బస్టాండ్లో గంజాయి పట్టుకున్న పోలీసులు



**వర్ధన్నపేట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలంలో ఉదయం 8 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసు వారు వర్ధన్నపేట బస్టాండ్ పక్కనగల ఎస్బిఐ బ్యాంకు ముందు ఇద్దరు గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులైన సామ్సంగ్ దళ బెహరా తండ్రి ఇసాక్ దళ బెహరా వయసు: 33 సంవత్సరాలు కులం: ఆదివాసి, వృత్తి: వ్యవసాయం గ్రామం జ్యోతి నగర్, సురడా, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం ఏ2) మార్తో రహే తో భర్త గిరిజన్ వయసు :40 సంవత్సరాలు, కులం: ఆదివాసి, వృత్తి : వ్యవసాయం గ్రామం జ్యోతి నగర్, సురడ, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం అను ఇద్దరూ వారికి తెలిసిన గంజాయి వ్యాపారం చేస్తున్న సయోని ఆమె ద్వారా గంజాయి రవాణా చేయుటకు ఒప్పందం చేసుకొని ఆమె ఇచ్చిన గంజాయిని తీసుకొని ఒడిస్సా రాష్ట్రంలోని చత్రపూర్ వద్ద తేదీ28/03/205 రోజున రాత్రి08:00 గంటలకు పూరి టు తిరుపతి వెళ్ళు రైలు ఎక్కి తేదీ29.03. 2025 రోజున మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ వద్ద ట్రైన్ దిగి మరల04:00 గంటలకు విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్ళు నవజీవన్ ఎక్స్ప్రెస్ ఎక్కి సూరత్ వెళ్ళుచుండగా అందాల రాత్రి 08:00 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొనగా అచట పోలీసులు బోగీలు చెక్ చేయుచున్నది చూసి నేరస్తులు ఇద్దరు వద్ద గల గంజాయి ఉన్న బ్యాగులను తీసుకొని ట్రైన్ దిగి వెనుక ద్వారం గుండా బయటకు వెళ్లి పక్కనే గల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోజు రాత్రి ఉండి తెల్లవారి అనగా 30.03.2025 రోజున ఉదయం10:00 గంటలకు అలా సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ కి వెళ్లగా ఇక్కడ పోలీసులు కనపడక మరల తిరిగి బస్టాండ్ కి వచ్చి ఆరోజు మొత్తం అక్కడే ఉండి తేదీ31.03.205 రోజున ఒక ఆటో ఎక్కి అంత దూరం వెళ్లి ఎవరూ లేని ప్రదేశంలో ఆటో దిగి రోజు మొత్తం అక్కడే ఉండి తేదీ01.04.2025 రోజున తిరిగి సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ దారి కొరకు మెయిన్ రోడ్డుకి రాగా వారు దగ్గర్లోనే వర్ధన్నపేట బస్టాండ్ ఉన్నదని చెప్పగా మేము బస్టాండ్ పక్కన కల ఎస్బిఐ బ్యాంకు ముందు బస్సు కోసం ఎదురుచూస్తుండగా మేము వెళ్లి పట్టుకున్నాం వారి వద్ద 32.750 కేజీల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. దాని విలువ అందాద 16,37,500/- కలదు. ఇద్దరు నేరస్థులను రిమాండ్కు తరలించనైనది. ఏసిపి నరసయ్య, కే శ్రీనివాసరావు సిఐ వర్ధన్నపేట తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చందర్, రాజు పోలీసులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు



**రాయపర్తి ,ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోఅనారోగ్యం తో మరణించిన ఎనగందుల యాదమ్మ పార్థివా దేహానికి పూల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్. అర్. అర్. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి. స్థానిక మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎం. పీ. టీ. సీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు ఎనగందుల యాదగిరి, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, మైస వెంకటేశం, గారే నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టసాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణిలు కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలోఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న సంకల్పంతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, నాయకులు మహమ్మద్ చోటే, పోశాల వెంకన్న గౌడ్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ,డైరెక్టర్ గుంటి కుమార స్వామి, ఎసి సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ల రవి, అక్బర్, తీగల సునీత నాంపల్లి రవీందర్, గుజ్జ రవీందర్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కొండ ఉపేందర్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, పాల్గొన్నారు.

## ఆక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**-ఇందిరమ్మరాజ్యంలో పోలీసుల,బుల్డోజర్ల రాజ్య**



**మరిపెడ,ఏప్రిల్01 (ప్రజాజ్యోతి)**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం పాటను ఆపాలని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మరియు సిపిఐ జిల్లా సమితి సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రషీద్ సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుమని తెలియజేశారు. ఈ సందర్భంగా హైద రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భూముల విషయాన్ని వెనుక తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలతో దంచేస్తామని వారు చేయించారు.

# సన్నబియ్యం నిరుపేదలకు వరం...

**-సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతుల ఉపేందర్ గౌడ్....**



**డోర్నకల్ ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)**
సన్న బియ్యం పేదలకు ఓ వరమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతల ఉపేందర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని మంగళవారం చిలుకోడు గ్రామంలో రేషన్ షాప్(1)హరినాథ్ బాబు డీలర్ స్వగృహంలో అనంతుల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం నిరుపేదలు తినడం లేదని సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుం దన్నారు. రైతులు పండించిన సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందిస్తుంది అని తెలిపారు. 3 వేల కోట్లు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. సన్న బియ్యం పక్కదారి పడకుండా చూడాలని అధికారులను కోరారు. వ్యవసాయానికి అవసరమయ్యే పనిముట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వ అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు రాజు యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించబోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రిజర్వేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీవార్డ్ నెంబర్ మిరియాల వీరన్న, అవనగంటి రామస్వామి,పందిరి ఉపేందర్, రాగం లాజర్, అవనిగంటిసతీష్, గంధసిరి శ్రీకాంత్,బడుగుల రాజేష్, గుండ వెంకన్న, గుండశ్రీకాంత్,అప్పల వెంకన్న, రుద్రాక్షల రాములు, పిట్టల రాములు, రుద్రాక్షల యేసు, గుండ రాములు, చిక్కుల వెంకన్న జరుపుల కైలా, మాలోత్ వెంకన్న, మాకులు, రాజారాం, సురేష్, సక్రం నాయక్, కాడెం హుస్సేన్, అనంతుల బచ్చయ్య, పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులను ఖండించండి....

**- రాష్ట్ర నాయకుడు మాలోతు శాంతి కుమార్ ను అరెస్ట్ చేసిన పోలీసులు**




**గార్ల,ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కి వ్యతిరేకంగా విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తుంటే వారిపై పోలీసులు లాఠీచార్జి చేసి అక్రమ అరెస్టులను చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతుగా చేస్తున్న పోరాటానికి డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు మాలోతు శాంతి కుమార్, జిల్లా నాయకుడు మహేష్, బాదావత్ యుగంధర్ లను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని కొనియాడారు..ఎట్టి పరిస్థితుల్లో యూనివర్సిటీ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. జెసిపి, బుల్డోజర్లను ఆపాకపోతే సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. అదేవిధంగా అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఒక ప్రకటనలో అన్నారు.

## సన్న బియ్యం నిరుపేదలకు వరం...

**-మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్**



**చెన్నారావు పేట. ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)**
సన్న బియ్యం పేదలకు ఓ వరమని మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని మంగళవారం చెన్నారావుపేట గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 430 2004 ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం నిరుపేదలు తినడం లేదని సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందిస్తుంది అని తెలిపారు. 3 వేల కోట్లు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. సన్న బియ్యం పక్కదారి పడకుండా చూడాలని అధికారులను కోరారు. వ్యవసాయానికి అవసరమయ్యే పనిముట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వ అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నిరుద్యోగ యువతకు రాజు యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించబోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రిజర్వేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, మండల నాయకులు బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, తోట రాము, కుమారస్వామి, యూత్ అధ్యక్షుడు లక్కరాజు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ర్యాంకర్ భవ్యకు ఘన సన్మానం

**-ఇష్టంతో చదివితే ఉన్నత స్థానానికి చేరుకుంటాము**

**-రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):**
కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుని విజయం సాధిస్తామని రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఇటీవల గ్రూప్ 1 ఫలితాలలో వరంగల్ నగరం ఏకశీలనగర్ కు చెందిన కుడికాల వెంకటేశ్వర్లు ఛాయదేవి దంపతుల చిన్న కూతురు కుమారి కుడికాల భవ్య రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పద్మశాలి ఆఫిషియల్స్ అండ్ ప్రోఫషనల్స్ అసోసియేషన్(పోపా) ఆధ్వర్యంలో అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, రాష్ట్ర సీనియర్ నాయకులు ధర్మపురి రాజగోవింద్, మాటేటి అశోక్, జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, కార్యదర్శి పాము శ్రీనివాస్, వద్నుల నరేందర్ మేరుగు సుభాష్, మాటేటి సంతోష్, బైరి శ్యామ్, బాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం



**హసన్ పేర్తి, ఏప్రిల్-01(ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసనపర్తి మండలం నాగారం గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి,చంటి రెడ్డి, నాగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరాజిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నక్కరవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్ ఖాన్, నాగారం గ్రామ సీనియర్ నాయకులు బండారి మొగిలి, సందరాజు, సంతోష్, మల్లాడి తిరుపతిరెడ్డి,మాదం దేవేందర్, కుముడి కుమార్, శంకర్, శ్రీకాంత్, కరెంటు రాజయ్య ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పేదోడి కంచంలో.."సన్నబియ్యం బువ్వ"

**-సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరగాలి..**
**జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్**



**డోర్నకల్,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):** నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజాప్రభుత్వమని జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రోజున సన్నబియ్యం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ములకలపల్లి, ఉయ్యాల వాడ, చిలుకోడు గ్రామాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ. ..ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీతో పాటు రాబోవు రోజుల్లో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా మరిన్ని సరుకులు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరుపేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది .సన్నబియ్యం బువ్వతో పేదోడి కడుపు నింపాలనే సంకల్పంతో ఉగాది నుం చే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా హుజుర్నగర్‌లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని నేటి నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నారని ఈ పథకానికి రేవంత్ ప్రభుత్వం..ప్రతి ఏటా సుమారు రూ. 2,858 కోట్ల ఖర్చు పెట్టనుందని తెలిపారు.

**సన్న బియ్యంతో అక్రమాలకు అడ్డుకట్ట:**

ఒకప్పుడు చాలా మందికి రేషన్ బియ్యమే ఆధారం. కానీ ఇప్పుడు అత్యంత నిరుపేదలకు కూడా రేషన్ బియ్యాన్ని తినడానికి ఇష్టపడటం లేదు. ఎందుకంటే రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పంపిణీ చేయడమే దీనికి ప్రధాన కారణం. రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకొని వాటిని కేజీకి రూ. 10 చొప్పున వ్యాపారులకు అమ్మేస్తున్నారు. ఆ దొడ్డు బియ్యాన్ని రిసైక్లింగ్ చేసి కొందరు కోట్లు సంపాదిస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సన్నాలను సాగు చేయాలని పిలుపునిచ్చింది. సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావించి ఈ నిర్ణయం తీసుకుందని బత్తుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డిఎస్ జగదీష్, తాళ్లూరి హనుమ, తాళ్లూరు రామయ్య, పెద్దిని నరసింహారావు, మహిళలు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య-శాఖ అధికారి డాక్టర్ బి సాంబ-శివరావు**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి):**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మంగళవారం వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ ఆరోగ్య మహిళా క్లినిక్ లో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని అన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్య మైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వై ద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందించ వలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడ దెబ్బ గురించి తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కల్పించాల ని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓ ఆర్ ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు. మరియు గడువు దాటి పోయిన మందు లు ఏమైనా ఉంటే వెంటనే వాటిని డిస్పోజ్ చేయాలని కోరినారు. వైద్యాధికారిని డా. జాబిలి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైకుంఠం మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోవాలి

**-అబ్బాయిపాలెం లో మగ్గాలను పరిశీలినలో**

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**



**మరిపెడ,ఏప్రిల్01(ప్రజాజ్యోతి)** చేనేత కార్మికులను ఆదుకోని వారికి ఆర్థిక సాయం అందించాలని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో దుస్స బాబు తయారు చేస్తున్న నేత బట్టలను, చేనేత మగ్గాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ చేతివృత్తులు పడిపోవడంతో చేనేత కార్మికులు జీవన ఉపాధి కోల్పోయి, సూరతు,భీమండి ప్రాంతాలకు వలసలు వెళుతున్నారనితెలిపారు. మండలంలోనిగుండెపుడి,అబ్బాయిపాలెం,బావోజి గూడెం,తదితర ప్రాంతాలలో ఉన్నారని వివరించారు. కులవృత్తిని కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రభుత్వాలు చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అర్హత కలిగిన చేనేత కార్మికులందరికీ వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని, వయోపరిమితి చెందిన వారికి వృధా పెన్షన్స్ అందించాలన్నారు. మగ్గాలున్న రాజీవ్ యువ వికాస పథకంలో వర్తింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,బాణాలరాజన్న,అబ్బాయి పాలెం శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య,నాయకులు జిన్నా లచ్చయ్య, నందిపాటి వెంకన్న,తాడూరి వీరింకులు,ఎర్ర వెంకన్న,తదితరులు ఉన్నారు.

## హనుమాన్ పూజా కార్యక్రమంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**రఘునాథపల్లి, ఏప్రిల్ 1( ప్రజాజ్యోతి)**
రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో జనగామ జిల్లా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ నిర్వహించిన హనుమాన్ భిక్ష(అన్నప్రసాద) కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరయ్యారు. హనుమాన్ భక్తులను కలుసుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ భక్తి మన సంస్కృతిలో విశేష స్థానం కలిగి ఉందని, భక్తి మార్గంలో నడిచే వారు ధైర్యంగా, నిబద్ధతతో ముందుకు సాగుతారని చెప్పారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వై. కుమార్ గౌడ్, జిల్లా నాయకులు లోక్కుంట్ల సృజన్ కుమార్, బండి కుమార్, యూత్ మండల అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, ఎడ్ల బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ మాలధారణ సభ్యులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చిట్యాల ఏప్రిల్ , 1 (ప్రజాజ్యోతి):**
,పేదవారి ఆకలి తీర్చడం కోసం సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం చిట్యాల మండలకేంద్రంలోని వెంకట్రావుపల్లి (సీ)లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి 6 కిలోల సన్నబియ్యం అందజేస్తూ అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు.రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని, రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమ,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీ కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, చిలుకల రాయకొమురు, మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్, యూత్ అధ్యక్షుడు అల్లం0కొండ కుమార్, గంగాధరి రవీందర్,రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య నిరు పేదలు సన్నబియ్యంతో కడుపునిండా అన్నం తినాలి

**- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**పాలకుర్తి ఏప్రిల్ , 1(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా సామాన్య నిరుపేదలు సన్నబియ్యంతో కడుపునిండా అన్నం తినాలని మంగళవారం మండలంలోని శాతపురం గ్రామంలో ఉచిత సన్న బియ్యం రేషన్ షాపులలో పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి అందించ డానికి ప్రభుత్వం కృషి చేస్తానని అన్నారు. రైతులకు సన్నని ధాన్యం సాగు చేసిన వారికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని తెలిపారు. రైతులు స్పందించి సన్నని ధాన్యం అధికముగా పండించడం జరిగిందన్నారు. ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని, ఎలాంటి అక్రమాలు జరిగిన సహించేది లేదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు ఒకరిపై మరొకరు వ్యక్తిగత దూషణలు

**-అయోమయానికి గురైన కార్యకర్తలు**

**-క్రమశిక్షణ విశిక్షణ కోల్పోయిన నాయకులు**



**వర్ధన్నపేట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఇన్ని రోజులు బయటపడని వర్గ పోరు ఇల్లంద గ్రామంలో మంగళవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముందు వ్యక్తిగత దూషణలతో బట్టబయలైంది. మండల నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో యూత్ అధ్యక్షుడు ఫోటో లేకపోవడంతో గొడవ జరిగినట్టు తెలుస్తుంది. దీంతో రెండు వర్గాలుగా విడిపోయి నెట్టి వేసుకునే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఇద్దరు నాయకులకు నచ్చజెప్పి గొడవ సద్దుమణిగేలా చేశారు. మండలంలో ఉన్నతమైన పోస్టులో ఉన్న నాయకులు ఆగ్రహానికి గురి కావడం. కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు నడుస్తున్నట్టు పలువురు గుసగుసలాడుతున్నారు. రానున్న స్థానిక ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని పదవుల కోసం అత్యుత్సాహంతో క్రమశిక్షణ లేకుండా విశిక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నారని పలువురు వాపోయారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు కష్ట కాలంలో ప్రతిపక్ష హోదాలో కష్టాలకు తట్టుకొని పార్టీ అధికారం రావడానికి ఎంతో శ్రమించి ఇబ్బందులకు గురై కేసులను ఎదుర్కొని ఈరోజు అధికారంలో ఉన్నాము. కానీ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరోజు కాంగ్రెస్ పార్టీ జెండా మోయని పార్టీకి జేజేలు కొట్టని కొత్త వ్యక్తులు ఈరోజు పదవుల కోసం అత్యుత్సాహంతో మా మీద గొడవకు దిగడం సరైనది కాదని ఒకరిపై ఒకరు దుర్భాషలాడారు. ఏది ఏమైనా బహిరంగంగా గొడవ పడడం కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లుతుందని పలువురు గుసగుసలాడారు. ఇరువర్గాలను కూర్చోబెట్టి ఇకపై ఇలాంటి గోడవ జరగకుండా అధిష్టానం సమన్యాయం పరచాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## పెంబర్తి లో అట్టహాసంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం



**హసన్‌పర్తి, ఏప్రిల్-01 (ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు పెంబర్తి గ్రామం లో ఆరు గ్యారంటీ లో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎస్సీ విభాగం బందెల రాజభద్రయ్య, అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్, మాజీ సర్పంచ్ జోరక పూల, కొయ్యడసునీల్ దేవరాజు, సౌరం సాంబయ్య, సుధాకర్, చరణ్, తాళ్లపెల్లి గోపాల్, నాగరాజు, మహేందర్, రాజబాబు, విజయ్ కుమార్, సుజిత్ బాబు, రాజయ్య,రేషన్ డీలర్ సదయ్య, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**టేకుమట్ల ఏప్రిల్ 01 ప్రజాజ్యోతి**
పేదవారి ఆకలి తీర్చడం కోసం సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం టేకుమట్ల మండలకేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రతి ఇంటికిఅందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ఉగాది పండుగ రోజున సీఎం రేవంత్ రెడ్డి లాంచఅనంగా ప్రారంభించారని అన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి 6 కిలోల సన్నబియ్యం అందజేస్తూ అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని, రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి వైనాల రవీందర్, జిల్లా మండల నాయకులు కత్తి సంపత్ గౌడ్, బండ శ్రీకాంత్, ఓరం సమ్మయ్య, శాస్త్రాల కిరణ్, నాంపల్లి వీరేశం, మార్కెట్ కమిటీ సభ్యులు లింగంపల్లి కిరణ్ రావు, పాల్గొన్నారు.

## గార్ల:రేపటి నుండి రైల్వే గేట్ మూసివేత




**గార్ల – బయ్యారం ఏప్రిల్ 01 ప్రజాజ్యోతి**
మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గ గార్ల మండలం పరిధిలోని ఉన్న రైల్వే గేట్ ను ఈనెల 2 నుండి 11 వరకు మూసి వేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు తెలియజేస్తూ మూడవ లైను మరమ్మత్తులు జరుగుతున్న శాఖ సఖ్యంగా కొనసాగుతున్న నేపథ్యంలో పనులు రీత్యా కారణం వలన 10 రోజుల వరకు రైల్వే గేట్లు మూసివేస్తున్నట్లు సెంట్రల్ రైల్వే అధికారులు తెలియజేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించి గ్రామ ప్రజలు, వాహనదా రులు గమనించి ఎందుకు సహకరించాలని ప్రయాణికులు రైల్వే అధికారులకు సహకరించి ఈ విషయాన్ని పలువురికి సూచించాలి అని కోరారు. గార్ల మండల రైల్వే ప్రజాప్రతినిధులు వివిధ పార్టీ సంఘాలు అట్టి విషయాన్ని ప్రయాణికులకు గమనించగలరని కోరారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**దేవరుప్పుల ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): –**
దేవరుప్పుల మండలం నిర్మలా గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు..రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక యొక్క ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హత గల కుటుంబాలకు చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ షాపుల్లో మోదీ ఫోటో పెట్టాలి..!

**-కేంద్రప్రభుత్వం 5 కేజీల సన్నబియ్యం ఇస్తే రాష్ట్రప్రభుత్వం 1 కేజీ ఇస్తుంది..**

**-బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి**



**తీత్మకూర్,ఎప్రిల్01,(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు కేంద్ర ప్రభుత్వమే బరిస్తోందని ఆత్మకూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున మండలంలోని పెంచికలపెట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియ్యం ఎవరు ఇస్తున్నారో తెలియచేస్తూ సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం ద్వారా ఆహారం పౌష్టిక సమాజం ప్రతి పేదవాడికి కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకంలో భాగంగా ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పథకంలో 5 కిలోల బియ్యం కేంద్రప్రభుత్వం 1 కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నారని అన్నారు.కరోనా సమయం నుండి 2028 వరకు కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా ప్రతి వ్యక్తికి 5 కిలోలు ఉచితంగా ఇస్తుందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక వ్యక్తికి ఒక కిలో ఇస్తూ మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని తెలిపారు.అందుకోసమే లబ్ధిదారులకు తెలియజేసే విధంగా రేషన్ షాప్ వద్ద నరేంద్రమోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రేషన్ షాప్ డీలర్లు రేషన్ షాప్ ల వద్ద నరేంద్ర మోడీ ఫోటో పెట్టేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి అల్లె మహేందర్ రేషన్ బియ్యం లబ్ధిదారులు డీలర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ విషయములో మెజార్టీ క్రెడిట్ కేంద్రానిదే

**- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్..**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగాది తర్వాత ప్రజలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది అని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం మరి సన్న బియ్యం విషయంలో ఎవరి క్రెడిట్ ఎంత అంటే కేంద్రం ఎంత ఖర్చు చేస్తుంది అనే విషయాన్ని ప్రజలకు ఎందుకు మీరు రాష్ట్ర ప్రభుత్వం చెప్పడానికి సంకోచిస్తుంది సొమ్ము ఒకడిది సోకొకరిది ల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ముందు తమ కాంగ్రెస్ పార్టీ నాయకుల పెక్సీలు పెట్టి గ్రామంలోని తమ పార్టీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలచే పంపిణీ జరపడం ప్రభుత్వానికి సిగ్గుచేటు సన్న బియ్యం పంపిన పథకంలో ఒక కిలో బియ్యం కు 40 రూపాయల ఖర్చు కేంద్రం భరించగా పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి భారం పడుతుంది పేదల ఆకలి తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది రాష్ట్రం ఎంత ఇస్తుందని విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. అసలు కరోనా నుండి కేంద్ర ప్రభుత్వమే గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రజలకు అన్ని విధాల సహకారంతో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం వచ్చేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం అందించడం జరిగిందని మర్చిపోవద్దు కనీసం రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోం సహాయశాఖ మంత్రి బండి సంజయ్ ఫోటోలు పెట్టకపోగా రాజకీయ కోణంలో రేషన్ షాప్ లో వారి పార్టీ కి సంబంధించిన వ్యక్తులచే బియ్యం పంపిణీ చేయడాన్ని గమనిస్తూ జిల్లా కలెక్టర్ గారు కచ్చితంగా రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన కచ్చితంగా నిలదీస్తాం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం తక్షణమే రేషన్ షాపులో ప్రధానమంత్రి మోడీ మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోలు పెట్టాలని భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండలం తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి. సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. ముష్కే వెంకటేష్ యాదవ్. జనగాని కిష్టయ్య. ఆడెపు శ్రీ వర్ధన్. చిదురల వెంకటేష్. నాంపల్లి అశోక్. కోడెం రమేష్. ఎర్రగొల్ల రాజు. తోట మల్లయ్య. అల్లి కుమారస్వామి . ఠాగూర్ శ్యాంసింగ్. వేల్పుల శ్రీనివాస్. బొక్కలపాటి కుమార్. తదితరులు పాల్గొన్నారు. 43

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఘనంగా సన్నబియ్యం పంపిణి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**

**కొత్తగూడ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తోలేం అనంతరావు గారు మాట్లాడుతూ గత పాలకులు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఉత్త గాలి మాటలు చెబుతూ పదేళ్లు పబ్బం గడిపారని... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల హామీలు భాగంగా ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను ఒక్కోటి అమలు చేస్తూ.. నేడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతు ందని మరోసారి రుజువైందని.. గత పాలకులు వరి వేస్తే ఉరే అని మాట్లాడి ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నామని దొడ్డు బియ్యం పంపిణీ చేస్తూ ప్రజలందరూ తినకుండా చేసి దళారులకు ఒక వ్యాపారంలో మారింది తప్ప ఏ ప్రజల్లో కూడా దొడ్డు బియ్యం తిని సంతోషంగా ఉన్న రోజులు లేవు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు మన ప్రియతమ నాయకు రాలు మంత్రివర్యులు ధనసరి సీతక్క గారు ప్రజల కోసం ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవారు సన్నం బియ్యం తినాలని ఒక గొప్ప సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. అందులో భాగంగా సన్నబడ్లు పండిస్తే గిట్టుబాటు ధరతో పాటు కింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రచారం చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో చాలామంది రైతులు సన్నా వడ్లు పండించడం ఆ వడ్లు కొనుగోలు చేసిన ప్రభుత్వం మళ్లీ అదే రైతులకు పేదలకు ఉచితంగా ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఇదే ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం కాంగ్రెస్



పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా అన్నారు.

## పేదోడి కంచంలో.."సన్నబియ్యం బువ్వ"

**-సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరగాలి..**

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**సంగెం,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):**
నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజాప్రభుత్వమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున సన్నబియ్యం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్ లో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడు తూ...ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీతో పాటు రాబోవు రోజుల్లో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా మరిన్నిసరుకులు పంపిణీ చేసేందు కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.నిరుపేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది.సన్నబియ్యం బువ్వతో పేదోడి కడుపు నింపాలనే సంకల్పంతో ఉగాది నుంచే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్‌లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని నేటి నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేయనున్నారని ఈ పథకానికి రేవంత్ ప్రభుత్వం. .ప్రతి ఏటా సుమారు రూ. 2,858 కోట్ల ఖర్చు పెట్టనుందని తెలిపారు.

**సన్న బియ్యంతో అక్రమాలకు అడ్డుకట్ట:**
ఒకప్పుడు చాలా మందికి రేషన్ బియ్యమే ఆధారం.కానీ ఇప్పుడు అత్యంత నిరుపేదలకు కూడా రేషన్ బియ్యాన్ని తినడానికి ఇష్టపడటం లేదు.ఎందుకంటే రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పంపిణీ చేయడమే దీనికి ప్రధాన కారణం.రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకొని వాటిని కేజీకి రూ.10 చొప్పున వ్యాపారులకు అమ్మేస్తున్నారు.ఆ దొడ్డు బియ్యాన్ని రిసైక్లింగ్ చేసి కొందరు కోట్లు సంపాదిస్తున్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సన్నాలను సాగు చేయాలని పిలుపునిచ్చింది.సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావించి ఈ నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే రేవూరి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,స్థానిక తహసీల్దార్ బి.రాజ్ కుమార్,ఎంపిడిఓ కే.రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదవరెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మడత కేశవులు, ఏఎంసి డైరక్టర్లు అచ్చ నాగారాజు,నర్సింహా నాయక్,మాజీ ఎంపిపి కందగట్ల కళావతి,జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,నరహరి,ఎస్సి సెల్ అధ్యక్షులు గుండేటి రాజు కుమార్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ పాషా,నాయకులు గాలి చేరాలు,దబ్బేట సారంగం,నాతి సుదాకర్,విరస్వామీ, వ్వెంకటేశ్వర్లు,సత్యం,ధోనికేనా శ్రీనివాస్,యూత్ నాయకులు మహిళా ప్రజాప్రతి నిధులు,రేషన్ డీలర్లు,అధికారులు ,మహిళలు, పాల్గొన్నారు.



**హెచ్ సి యు లో విద్యార్థులపై జరిగిన**

## దమన కాండను ఖండించిన బి.ఆర్.ఎస్

**- ఎప్పుడు ఎన్నికల వచ్చిన బి.ఆర్.ఎస్. దే విజయం**

**రాయపర్తి ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి**
హెచ్ .సి .యూ లో విద్యార్థులపై జరిగిన దమన కాండను ఖండించిన బి.అర్.ఎస్.రాయపర్తి మండల యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి.తెలంగాణలో పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి.ప్రభు త్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తే గొంతులు నొక్కుతున్నారు అని విఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఉబ్బని సింహాద్రి అన్నారు. మంగళవారం రాయ పర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులను,దాన్ని కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు.తెలంగాణాలో పత్రిక స్వేచ్ఛ,భావ ప్రకటన స్వేచ్ఛ ను ప్రభుత్వం అణచివేస్తుంది అన్నారు.కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అరాచకాలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి అన్నారు.దేశమంతా రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతు పత్రికా స్వేచ్ఛపై స్పీచులిచ్చే రాహుల్ గాంధీ తెలంగాణలో సొంత పార్టీ తీరుపై మౌనమెందుకో చెప్పాలి.ద్వంద ప్రమాణాలను పక్కనబెట్టి ఇకనైనా ప్రజాస్వామ్య పాలన చెయ్యాలని పార్టీకి రాహుల్ ఆదేశాలివ్వాలి.ఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ దే విజయం.కేసీఆర్ సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఎస్ఎఫ్ఐ నాయకులు ముందస్తు అరెస్టు



**పరకాల, ఏప్రిల్ 1,(ప్రజా జ్యోతి )**
హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను మంగళవారం పరకాల పట్టణ ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ,అవంతరాలు ఎదురైనా విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతామని అన్నారు .పోలీసుల ముందస్తు అరెస్ట్ అయిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు మడికొండ ప్రశాంత్ ,ఈశ్వర్, ఉన్నారు.

# ఖిలా షాపూర్,కన్నాయపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీకి ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

-తెల్లరేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ

-ప్రజా ఆరోగ్య రక్షణయే ప్రభుత్వ లక్ష్యం

-జిల్లా నాయకులు లోనే శ్రావణ్ కుమార్-



**రఘునాథపల్లి, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామంలో ప్రారంబించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు లోనే శ్రవణ్ కుమార్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఉగాది కానుకగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అది మంచి నిర్ణయమని ప్రజల నుండి మంచి ఆదరణ ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ చెవ్వ శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చీమల కుమార్, పగిడిపాల అశోక్, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, నలుగురి ఉపేందర్, మాజీ ఎంపిటిసి అల్లిబిల్లి కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ పొన్నం కుమార్, సేరి సోమిరెడ్డి, భాష పాక కుమార్, మంతపురి అనిల్, కన్న సోమయ్య, మల్కాపురం అశోక్, బత్తిని సతీష్, దాసరి భాస్కర్, కళావతి, గ్రామ ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది. 15

# ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవం






**హసన్‌పేర్తి, ఏప్రిల్-01(ప్రజాజ్యోతి):**

ఎస్ ఆర్ యూనివర్సిటీ మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) సంయుక్తంగా 2024-2025 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఏప్రిల్ 1, 2025న జెడ్పిహెచ్ఎస్, ఎల్లాపూర్‌లో ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 7, 2025 వరకు కొనసాగనున్న ఈ శిబిరం విద్యార్థులలో సామాజిక బాధ్యత, సమాజానికి సేవ మరియు పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. కె. రవీందర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ప్రత్యేక శిబిరం విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవా భావాన్ని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనే ప్రేరణను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛతా డ్రైవ్‌లు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, స్థానిక ప్రజల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యూనివర్సిటీ యాజమాన్యం, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ కృషిని అంకితం చేయాలని సంకల్పించారు. ఎస్ ఆర్ యూనివర్సిటీ యొక్క సామాజిక బాధ్యత మరియు సమాజ సేవ పట్ల నిబద్ధతకు ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రామాణికంగా నిలుస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డా. ఆర్. అర్చన రెడ్డి, రిజిస్ట్రార్,డా. జి. భూపాల్ రాజ్, డీన్, సోఎ,డా. ఎ.వి.వి. సుధాకర్, డీన్, ఎస్‌డబ్ల్యూ,డా. కె. రవీందర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త,మి. పి. సంపత్, హెడ్ మాస్టర్, జెడ్పిహెచ్ఎస్ ఎల్లాపూర్,డా. ఆర్. భార్గవ, మెడికల్ ఆఫీసర్, హసన్‌పర్తి మండలం, శ్రీమతి జి. దివ్య రాణి, కార్పొరేటర్, 65వ డివిజన్,శ్రీమతి కె. అరుణ, జెడ్పిహెచ్ఎస్ కమిటీ చైర్‌పర్సన్, ఎల్లాపూర్,వై. ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్సీ విభాగం, హన్మకొండ జిల్లా,ఎన్. సునీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎల్లాపూర్,గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, దుర్గాప్రసాద్, కుమారస్వామి, భిక్షపతి, బన్నీ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం

-అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకాంత్



**పాలకుర్తి ఏప్రిల్ , 1(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన గుంటోజు మధు అనారోగ్యంతో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతుపతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితు లలో ఎందరో చిన్నపిల్లలు తల్లి మరణించిన వారు, తండ్రి మరణించిన వారు,తల్లి తండ్రి మరణించిన పిల్లలు ఎంతో హీనంగా బ్రతుకుతున్నారని, వారి పిల్లలను మానవత్వంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మా వంతు సహాయంగా అందిస్తున్నా మని తెలిపారు. తల్లిని తండ్రిని కోల్పోయిన పిల్లలను ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు బియ్యం,నిత్యావ సర వస్తువులతో ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. జనరల్ సెక్రటరీ జీడి హరీష్ ,కోశాధికారి ఒర్రె కుమారస్వామి ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్ పెండ్లి భాస్కర్, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.